ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

సంపుటి - 02 సంచిక -76 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 27 డిసెంబర్ 2024

# సంస్కరణల కింగ్ అస్తమయం

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత



తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేరిన మన్మోహన్ సింగ్ పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచిన కాంగ్రెస్ సీనియర్ నేత

26/09/1932
26/12/2024



### ఆర్థికమంత్రిగా, ప్రధానిగా కీలక భూమిక
### పలువురు ప్రముఖుల సంతాపం

న్యూఢిల్లీ,డిసెంబర్26ఆంధ్ర ప్రగతి
భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి 9:15 నిమిషాలకు మన్మోహన్ చనిపోయినట్లు ప్రకటించారు. అంతకముందు మన్మోహన్ అస్వస్థతకు గురి కాగానే రాత్రి 8 గంటలకు ఎయిమ్స్‌కు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన..

మిగతా 2లో

# జగన్ ప్రజాదర్బార్..

**ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న వైసీపీ అధినేత**

**పులివెందుల పర్యటనలో ఉన్న జగన్**

**సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం**



పులివెందులఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26:
క్రిస్మస్ వేడుకల కోసం పులివెందులకు వెళ్లిన జగన్ వివిధ కార్యక్రమాలతో బిజీగా గడుపుతున్నారు. పులివెందులలోని తన క్యాంపు కార్యాలయంలో ఈరోజు ఆయన ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు. కాసేపటి క్రితం జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వైసీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు తరలి వస్తున్నారు. ప్రజల నుంచి ప్రస్తుతం జగన్ వినతి పత్రాలను స్వీకరిస్తున్నారు. వినతుల స్వీకరణ అనంతరం జగన్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది. పులివెందుల నుంచి జగన్ రేపు బెంగళూరుకు తిరుగుపయనం కానున్నారు.

# టీడీపీ, జనసేనలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయి

**వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను కేంద్రం ఆదుకోవడం లేదన్న షర్మిల**

**మిట్టల్ స్టీల్ గురించి చంద్రబాబు చర్చిస్తున్నారని విమర్శ**

**వైజాగ్ స్టీల్ ను సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్**



అమరావతి,ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 26:
కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. 243 మంది పని చేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్ కు పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి... 26 వేల మంది పని చేసే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవడానికి మాత్రం మనసు రావడం లేదని దుయ్యబట్టారు. ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న జేడీఎస్ రూ. 15 వేల కోట్ల నిధులు రాబట్టిందని... కేంద్రంలోని ఎన్డీయేకు ఊపిరి పోసిన టీడీపీ, జనసేన పార్టీలు మాత్రం కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయని విమర్శించారుమిగతాది 2లో...

# ట్రూఅప్ చార్జీల కర్త, కర్మ, క్రియ అన్నీ జగనే

మంత్రి అచ్చెన్నాయుడు



2లో

ఏపీలో విద్యుత్ చార్జీల భారం మోపారంటూ వైసీపీ నిరసనలు

విద్యుత్ చార్జీల పెరుగుదలకే జగనే కారణమన్న అచ్చెన్నాయుడు

జగన్ చేసిన పాపాలు నేడు శాపాలుగా మారాయని విమర్శలు



# ఎనిమిదో తేదిన ఎపికి ప్రధాని మోదీ

కూటమి ప్రభుత్వ ఏర్పాటైన తర్వాత తొలి టూర్

ఏకంగా రూ.85 వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్ లకు శంకుస్థాపన

విశాఖ రైల్వే జోన్ భవన నిర్మాణానికి భూమి పూజ

పూడిమడకలో ఎన్టీపీసీకి ఏర్పాటునకు అంకురార్పణ

నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన

మోదీతో పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

2లో

# 27న విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త నిరసన జయప్రదం చేయాలి

: సజ్జల రామకృష్ణారెడ్డి

**రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల విద్యుత్ చార్జీల భారం మోపడం దారుణమన్న సజ్జల**

**అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శనలను విజయవంతం చేయాలన్న సజ్జల**

**వైసీపీ జిల్లా అధ్యక్షులతో టెలీ కాన్ఫరెన్స్‌లో నిరసనలపై దిశానిర్దేశం చేసిన సజ్జల**



అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26:
కూటమి సర్కార్ విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27న తలపెట్టిన ర్యాలీలు, వినతి పత్రాల సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారుమిగతాది 2లో...

# మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం రూ.26.13 కోట్లు విడుదల.!

**-మైనార్టీలను దగా చేసిన గత ప్రభుత్వం.**

**-మైనార్టీల సంక్షేమానికి బృహత్తర ప్రణాళిక అమలు.**

**-రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 26:
రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి జన వికాస్ పథకం(పీఎంజేవీకే) నిధులను సద్వినియోగం పరుచుకుని మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం తొలివిడతగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.26.13 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఈ మేరకు గురువారం అమరావతిలో నిధుల మంజూరు విషయంపై ఒక ప్రకటన విడుదల చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పీఎంజెవీకే పథకాన్ని కేంద్రం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి జన వికాస్ పథకం కింద రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం వివిధ నిర్మాణాలకు రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు.మైనారిటీల విద్యాభివృద్ధి కోసం బాల బాలికలకు జూనియర్ కళాశాలల ఏర్పాటు, సంక్షేమ హాస్టళ్లు, కమ్యూనిటీ హాల్స్, తదితర నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో మైనార్టీలు దగాకు గురయ్యారని, ఏ ఒక్క సంక్షేమ పథకానికి కూడా మైనార్టీలు నోచుకోలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేసిన పీఎంజీవీకే పథకానికి కూడా రాష్ట్ర వాటా కింద గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. పైగా కేంద్రం నిధులు కూడా దారి మల్లించడంతో మైనార్టీలకు చెందిన సంస్థల నిర్మాణాలు త్రిశంకు స్వర్గంలో నిలిచాయని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన రీతిలో వివిధ సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. పీఎంజెవీకే నిధులతో చేపట్టే నిర్మాణాలతో మైనార్టీల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలు నెలకొల్పితే వేలాది మంది మైనార్టీ విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. కేంద్ర నిధులను పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు అందుకు తగ్గట్లుగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధమైన చర్యలను తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే పీఎంజెవీకే పథకానికి తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 26.13 కోట్లను విడుదల చేస్తూ ఈనెల 24వ తేదీన అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు.

# ఎనిమిదో తేదిన ఎపికి ప్రధాని మోదీ

**కూటమి ప్రభుత్వ ఏర్పాటైన తర్వాత తొలి టూర్**

**నక్కపల్లిలో స్టీట్ ప్లాంట్ కు శంకుస్థాపన**

**మోదీతో పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్**



అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26:
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక్కసారి కూడా రాష్ట్రానికి రాలేదు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన లేదు. తాజాగా దానికి ముహూర్తం ఫిక్స్ అయింది. నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటన ఖరారైంది. వచ్చే ఏడాది అంటే 2025 జనవరి 8న ఏపీకి రానున్నారు.
రూ.85 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన
ఉత్తరాంధ్రలో పర్యటించనున్న మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పర్యటనలో రూ.85 వేల కోట్ల విలువైన పనులకు భూమి పూజ చేయనున్నారు. విశాఖ రైల్వే జోన్‌తో సహా అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీకి శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటు నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌తో సహా మరెన్నో తదితర నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు.
ఈ ప్రాజెక్టుల ఎంతో మంది ఉపాధి అవకాశాలు పొందనున్నారు. దీని ద్వారా దాదాపు 25 వేల మందికి ప్రత్యక్షంగానూ, మరో 40 వేల మందికి పరోక్షంగానూ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి మోదీ రాష్ట్రానికి రానుండటంతో మంత్రి నారా లోకేష్ సహా ఎంపీ సీఎం రమేశ్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.
జనవరి 8న జరగబోయే ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారు. ఇదిలా ఉంటే వాస్తవానికి ప్రధాని మోదీ నవంబర్‌లోనే రాష్ట్ర పర్యటనకు వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. దాని కోసం నవంబర్‌లో షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది.
కానీ అప్పుడు తుపాను రావడంతో ఆయన పర్యటన రద్దయింది. ఆ తర్వాత నవంబర్ 29కి వాయిదా పడింది. అప్పటికీ తుపాను ప్రభావం ఉండటంతో రెండోసారి కూడా వాయిదా పడింది. ఇప్పుడు మళ్లీ జనవరి 8న ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది.



# సంస్కరణల కింగ్ అస్తమయం

(మొదటి పేజీ తరువాయి)
ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26, 1932లో అప్పటి అవిభక్త భారతదేశంలోని ప్రస్తుత పాకిస్తాన్ పంజాబ్ లోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో అప్పటి పీవీ నరసింహరావు ఆయనను తన మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా తీసుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన వ్యక్తిగా, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా మన్మోసింగ్ ఘనత వహించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో పదేళ్లపాటు భారత ప్రధానిగా పనిచేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. 33 సంవత్సరాల తర్వాత ఎగువ సభలో తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించారు. పీవీ.నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో జూన్ 1991లో ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అస్సాం నుంచి ఎగువ సభలో ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. 2019లో రాజస్థాన్‌కు మారారు. పార్లమెంటులో పెద్ద నోట్ల



రద్దును మన్మోహన్ సింగ్ వ్యతిరేకించారు. దీన్ని 'వ్యవస్థీకృత దోపిడీ మరియు చట్టబద్ధమైన దోపిడీ'గా మన్మోహన్ అభివర్ణించారు.
మన్మోహన్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, ప్రియాంక, రాబర్ట్ వాద్రా, సిఎంరేవంత్ రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన దేశానికి సేసిన సేవలను కొనియాడారు.



# అమరావతి పై ఎందుకింత అక్కసు..!



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 26:
నవ్యాంధ్ర రాజధాని కడితే.. లక్షల మందికి ఉద్యోగాలు.. అసలు రాజధాని నిర్మాణం పూర్తికాకముందే.. నిర్మాణ సమయంలోనే వేలాది మందికి ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి. ఇక, స్థానికంగా చిన్న చిన్న వ్యాపా రాలు జోరుగా పుంజుకుంటాయి. ఇక, రియల్ ఎస్టేట్ పుంజుకుంటుంది. తద్వారా.. మరింత మందికి ఉపా ధి, ఉద్యోగాలు ఎదురు వస్తాయి. ఇక, ఈ నిర్మాణం పూర్తయితే.. చెప్పడానికి కూడా మాటలు చాలవు. ఇది వాస్తవం. ఒక కొత్త నగరం ఏర్పడిన తర్వాత.. జరిగే పరిణామాలు అందరికీ తెలిసిందే.అందుకే.. ప్రపంచ వ్యాప్తంగా.. అనేక దేశాల్లో కొత్త కొత్త నగరాలను సృష్టిస్తున్నారు. ఫలితంగా.. పెట్టు బడు లు వచ్చేందుకు కొత్త ఉద్యోగాలు సృష్టించేందుకు కూడా అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఏపీలోనూ నవ్యాంధ్ర రాజధానిపై అనేక ఆశలు, ఆకాంక్షలు కూడా ఉన్నాయి. అయితే.. కలల రాజధానిపై అనేక రూపాల్లో అక్కసు వెళ్లగక్కుతూ.. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ప్రచారం.. రాస్తున్న లేఖలు వంటివి తీవ్ర చర్చనీయాంశంగా మారాయి."ఒక పని మనం చేయలేక పోవచ్చు. వారు చేస్తుంటే.. ముందే విమర్శలు ఎందుకు? చేశాక మాట్లాడదాం " అని ఏపీ ఉమ్మడి అసెంబ్లీలో విపక్ష నేతగా ఉన్న మర్రి చెన్నారెడ్డి(తర్వాత సీఎం) చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. వైసీపీ నాయకులకు ఈ స్పృహ కూడా కనిపించడం లేదు. వారు అధికారంలో ఉన్నప్పుడు.. అమరావతిని పస్తు పెట్టి.. కుక్కలు చింపిన విస్తరి చేశారు. కానీ, ఇప్పుడు ఏదో అడుగులు ముందుకు పడుతుంటే.. అడుగు అడుగునా పుల్లలు పెడుతున్నారు.ఇటీవలే ఓ ఆగంతకుడు ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశాడు. ఏపీ రాజధాని అందరి అనుమతితో వచ్చిం దికాదని, రైతులను పీడించి భూములు తీసుకున్నారని పేర్కొన్నాడు. అందుకే రుణం ఇచ్చే ముందు ఆలోచించుకోవాలని కూడా సూచించాడు. ఇక, తాజాగా మరో విష ప్రచారం ప్రారంభమైంది. అమరావతి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి నిధులు అందడం లేదని.. ఈ క్రమంలో అమరావతి సెస్సు పేరిట ప్రజలపై భారాలు మోపేందుకురెడీ అయిందని.. ప్రచారం చేస్తున్నారు.అంతేకాదు.. దీనిని వ్యతిరేకించాలని కొన్ని వార్తలు సోషల్ మీడియాలోనే కాకుండా.. ఓ వర్గం మీడియా లోనూ ప్రచారం అవుతున్నాయి. దీంతో ఏదో ఒక రకంగా.. అమరావతిపై భయ భ్రాంతులు.. అపోహలు పెల్లుబికేలా.. ప్రచారంలోకి వచ్చేలా కొన్ని వర్గాలు ముఖ్యంగా వైసీపీ వర్గాలు ప్రయత్నించడం ఇప్పుడు సర్వత్రా విస్మయాన్ని కలిగిస్తుండడం గమనార్హం.

## 27న విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త నిరసన జయప్రదం చేయాలి : సజ్జల రామకృష్ణారెడ్డి

(మొదటి పేజి తరువాయి)
తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి బుధవారం ఆయన జిల్లా పార్టీ అధ్యక్షులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం వేయడం దుర్మార్గమన్నారు. పెంచిన చార్జీలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శనలు నిర్వహించి వినతి పత్రాలను సమర్పించాలన్నారు. అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జిలు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్నారు. రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షుల నేతృత్వంలో ఇప్పటికే పార్టీ శ్రేణులతో సమావేశాలు జరిగాయన్నారు. అన్ని జిల్లాల్లోనూ వైసీపీ పోరుబాట పోస్టర్ల ఆవిష్కరణలు నిర్వహించారన్నారు. వైసీపీ చేపట్టిన ఈ నిరసనలపై ఇప్పటికే ప్రజల్లో ఆదరణ కనిపిస్తోందని సజ్జల అన్నారు. ప్రజా సమస్యలపై వైసీపీ బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తోందని తెలిపారు.
విద్యుత్ చార్జీల పెంపు భారం అన్ని వర్గాలపై పడుతోందన్నారు. దీంతో ఆయా వర్గాలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. వీరంతా వైసీపీ తలపెట్టిన నిరసనల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ క్రమంలో ప్రజా సంఘాలు, సంస్థలను కలుపుకుని నిరసన ప్రదర్శనలు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ట్రూఅప్ చార్జీల కర్త, కర్మ, క్రియ అన్నీ జగనే మంత్రి అచ్చెన్నాయుడు

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 26:
ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచుతూ, అధిక బిల్లులతో ప్రజల నెత్తిన భారం మోపుతోందని వైసీపీ నిరసనలు చేపడుతుండడం తెలిసిందే. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. రాష్ట్రంలో కరెంటు ట్రూఅప్ చార్జీల కర్త, కర్మ, క్రియ అన్నీ జగనే అని ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెరుగుదలకే జగనే కారణమని స్పష్టం చేశారు. జగన్ గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.
నాడు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపి... నేడు ధర్నాలు, ర్యాలీలు చేయడం సిగ్గుచేటని అచ్చెన్నాయుడు విమర్శించారు. యూనిట్ విద్యుత్ రూ.5కే వస్తున్నా జగన్ కొనలేదని, కమీషన్లకు కక్కుర్తిపడి యూనిట్ విద్యుత్ రూ.8కి కొన్నారని వివరించారు. జగన్ చేసిన పాపాలు నేడు శాపాలుగా మారాయని అన్నారు

## టీడీపీ, జనసేనలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయి

(మొదటి పేజీ తరువాయి)



వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాలని కోరుతూ 1,400 రోజులుగా కార్మికులు ఉద్యమాలు చేస్తుంటే సీఎం చంద్రబాబు మాత్రం ప్రధానితో మిట్టల్ స్టీల్ గురించి చర్చిస్తున్నారని షర్మిల విమర్శించారు. మిట్టల్ పెట్టబోయే ప్లాంట్ కు ఇనుప ఖనిజం కొరత లేకుండా చూడాలని కోరుతున్నారని... ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను సెయిల్లో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కు న్యాయం జరగకపోతే ఎన్డీయే నుంచి టీడీపీ, జనసేన బయటకు రావాలని డిమాండ్ చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 27 డిసెంబర్ 2024

# జనవరి వేడుకలను మొక్కల ద్వారా లేదా విద్యా సామాగ్రి ద్వారా జరుపుకుందాం

**-జిల్లా అధికారులకు ప్రజలకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్/ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ రాజకుమారి గనియ.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 26: రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన గ్రీట్ విత్ గ్రీన్ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి జనవరి వేడుకలను మొక్కలతో లేదా విద్యా సామాగ్రితో జరుపుకుందాం అనే సందేశంతో కూడిన రెడ్ క్రాస్ సొసైటీ ముద్రించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ గౌరవ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ శ్రీమతి రాజకుమారి గనియ కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలను మొక్కల ద్వారా జరుపుకొని నంద్యాల జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేద్దామని లేదా ప్రభుత్వ స్కూల్స్ లో, హాస్టల్స్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలలో ఉపయోగపడే విధంగా జామెంట్రీ బాక్స్, రఫ్ నోట్ బుక్స్ లాంటి విద్యాసామాగ్రిని అందజేయడం ద్వారా పేద విద్యార్థులకు సహకరించవచ్చు అని అన్నారు.అలాగే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీకి రెండు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, జనవరి వేడుకల రోజున సేకరించిన మొక్కలను, విద్యాసామాగ్రిని రెడ్ క్రాస్ సొసైటీ కి అందజేయాలని రెడ్ క్రాస్ వారు ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటుతారని, విద్యాసామాగ్రిని విద్యార్థులకు పంచుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ప్రధాన కార్యదర్శి/డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటలకు సస్యరక్షణ చర్యలు తీసుకోండి.

**-నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 26:
ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడి తోటలకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లాలో మామిడి సుమారు 15000 ఎకరాలలో సాగులో వున్నందున మామిడి తోటలు పూమొగ్గ దశ, పచ్చిపూత దశ మరియు పూత దశలో వున్న దృష్ట్యా ప్రస్తుత వాతావరణ పరిస్థితులకనుగుణంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడినటువంటి అల్పపీడనం వలన గత 2-3 రోజులుగా రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురవటం జరిగిందని, అదే విధంగా అల్పపీడన ప్రభావం వలన గత 2-3 రోజులుగా అత్యల్ప ఉష్ణోగ్రతలు 22.4సి %to% 25.1సి నమోదు కావడండం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల (మబ్బులు లేదా ముసురుతో కప్పబడిన వాతావరణం) వల్ల రసం పీల్చే పురుగుల ఉధృతి మరియు తెగుళ్ళ ఉధృతి అధికమయ్యే అవకాశం వుందన్నారు. రైతులందరూ ఉద్యాన శాఖ అధికారుల సూచనలను పాటించి చీడ పీడలను నివారించుకోవాలని కోరారు. మామిడి తోటలు పూమొగ్గ దశలో ఉన్నట్లయితే తేనె మంచు పురుగులు, పక్షికన్ను తెగులు, బూడిద తెగులు నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ మరియు క్లోరోథలోనిల్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. మామిడి తోట పచ్చిపూత దశలో వున్నట్లయితే తేనె మంచు పురుగు, పక్షికన్ను తెగులు మరియు బూడిద తెగులు నివారణకు థయామిథాక్సమ్ 0.3 గ్రా. లేదా బుప్రోఫెజిన్ 1.5 మి.లీ మరియు హెక్సాకోనజూల్ 2 మి.లీ లేదా కార్బండజిమ్స్, మాంకోజెబ్ కలిపి 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం మామిడి తోటలకు నీరు అందించడం నిలిపి వేయాలని, తోటలను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించిన నంద్యాల క్రీడాకారులు

**-అభినందించిన డాక్టర్ రవి కృష్ణ.**




ఆంధ్రప్రదేశ్ నంద్యాల డిసెంబర్ 26: కోయలకుంట్ల లో సోమవారం ఏ ఎన్ కె ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన ఆహ్వాన ప్రాంతీయ బాక్సింగ్ పోటీలలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులు 11 మంది వివిధ వయసు కేటగిరీలలో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కళారాధన కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ విజేతలను,శిక్షణ ఇచ్చిన సర్దార ఖాన్,షా నవాజ్ ఖాన్ లను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ బాక్సింగ్ లో చిన్నారులు ఆసక్తి కనపరచడం అభినందనీయమని, భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలలో కూడా పాల్గొనడానికి అవసరమైన తర్ఫీదు పొంది, నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, నంద్యాల జిల్లా బాక్సింగ్ అకాడమీ సంయుక్త కార్యదర్శి సర్దార్ ఖాన్, కార్యవర్గ సభ్యుడు షానవాజ్ ఖాన్, పతకాలు సాధించిన క్రీడాకారులు పాల్గొన్నారు. జిలాన్,ఆదిల్, చేతన్, తన్వీర్, ముబాశిర, దేవాన్ష్, రితిక, ఆసిద్,ఆఫ్రా ,మంజునాథ్, అజయ్ లు వివిధ వయస్సు కేటగిరీలలో స్వర్ణ పతకాలు, ప్రశంస పత్రాలు అందుకున్నారు.

## మెగా మెమొరీ వర్క్ షాప్ లో బాల అకాడమీ పాఠశాల విద్యార్థిని విజయం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 26: నంద్యాల పట్టణంలోని తెలుగుపేటలో ఉన్న ఎన్టీఆర్ మున్సిపల్ టౌన్ హాల్లో 25వ తేదీన జరిగిన 'మెమరీ ఇన్వెన్స్మెంట్ వర్క్ షాప్'లో జరిగిన మెమొరీ గేమ్ లో బాల అకాడమీ పాఠశాల విద్యార్థిని ఎస్.రుమేష (8వ తరగతి) "జిఎంఈ ఎక్సలెంట్"అవార్డును సాధించింది ఇందుకుగాను పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మేడం గారు తమ పాఠశాల విద్యార్థినికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

# జ్ఞాన సముపార్జనతో జీవన్ముక్తి.

**-ధర్మ ప్రచారకులు రాధా మనోహర్ దాస్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 26:
జ్ఞాన సముపార్జనతో జీవన్ముక్తి లభిస్తుందని, అదే నిజమైన ఆనందమని ధర్మ ప్రచారకులు రాధా మనోహర్ దాస్ స్వామి భక్తులకు ఉపదేశించారు. ధనుర్మాసం సందర్భంగా కర్నూలు నగర శివారులోని గోదాగోకులం నందు జరుగుతున్న ధార్మిక కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. గోదా అంటే సకల సంపదలను ప్రసాదించే తల్లి అని, నియమనిష్టలతో భగవంతుడిని సేవించుకుంటే సకల సంపదలు మన వశమవుతాయని గోదాదేవి తన భక్తి మార్గం ద్వారా మనకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ద్రవిడ వేదంగా విరాజిల్లుతున్న తిరుప్పావై పాశురాలు పారాయణం అనంత పుణ్యఫలమని, మధుర భక్తికి నిదర్శనమని అన్నారు. అఖండ విష్ణు సహస్రనామ పారాయణ సప్తాహంలో భాగంగా ఐదవ రోజు వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, చైర్మన్ పల్లెర్ల నాగరాజు, గోదాగోకులం సభ్యులు మహేశ్వర రెడ్డి, తల్లం సురేశ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, టి.శ్రీనాథ్, చిత్రాల వీరయ్య, వేముల జనార్దన్, భీమిశెట్టి ప్రకాశ్, లింగం కృష్ణయ్య, బాల సుధాకర్, వేదపండితులు రమేశ్ బట్టర్, కిరణ్ బట్టర్, మహిళా మండలి సభ్యులు ధర్మరాజు శైలజమ్మ, పాలాది విజయ, చంద్రకళ, తలుపుల సరితతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల వివాహానికి చేయూత

**-దాతృత్వం చాటుకుంటున్న జనసేన నాయకులు.**



ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 26:
మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి గ్రామంలో ఆడబిడ్డల వివాహానికి జనసేన పార్టీ నాయకులు చేయూత అందించారు. గురువారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య,జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆడబిడ్డల వివాహానికి, మూడు కుటుంబాలకు, పసుపు కుంకుమతో పాటు, రూ.3000 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు భోనాసి ప్రసాద్,సాయి, అలగాని సురేష్ గౌడ్, చిన్న కుళాయి వెంకటేష్ , శ్రీను,దీవన్,వేణు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కలను దూరం చేసిన వైసీపీ ప్రభుత్వం

**-గృహ ప్రవేశాలు చేయకుండనే బ్యాంకుల నుంచి నోటీసులు.. -కూటమి ప్రభుత్వంలో తీరనున్న టిడ్కో లబ్దిదారుల కష్టాలు.**

**-జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి.**




ఆంధ్ర ప్రగతి చిలకలూరిపేట డిసెంబర్ 26: పేదోడి సొంతింటి కలను నాటి వైసీపీ ప్రభుత్వం దూరం చేస్తే... పేదల ఆకాంక్షలను గుర్తించి వారి సొంతింటి కల సాకారం అయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వచ్చేఏడాది జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేసి, ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక మంత్రి నారాయణ వెల్లడించటం వల్ల పేదల కల సాకారం కానున్నదని పేర్కొన్నారు. గృహ ప్రవేశాలు చేయకుండానే బ్యాంకుల నోటీసులుగత టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిడ్కో ఇళ్ల నిర్మాణ ప్రాజెక్టుకు వైపీపీ ప్రభుత్వంలో గ్రహణం పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేవారు. లబ్దిదారులకు మంజూరు చేసిన గృహాలపై గత ప్రభుత్వం బ్యాంకు ఋణాలు తీసుకుని, సొమ్మును డ్కెవర్టు చేయడం జరిగిందన్నారు. ఫలితంగా ఆయా గృహాలు నాన్ పెర్ఫార్మింగ్ అస్సెట్లుగా మిగిలిపోయాయన్నారు. రివర్స్ టెండరింగ్, లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు అంటూ వివిధ కారణాలు చూపి పనులు, కాంట్రాక్టర్లకు బిల్లులు నిలిపివేసిందని గుర్తు చేశారు.. దీంతో ఎక్కడి నిర్మాణాలు అక్కడే ఆగిపోయాయని,. ఇళ్లు అందక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో టిడ్కో గృహాలకు సంబంధించిన నిర్మాణాలు, లబ్ధిదారుల ఎంపిక, లబ్ధిదారుల వాటా చెల్లింపులు, వారి పేరున బ్యాంకు రుణాలు మంజూరు వంటి ప్రక్రియ జరిగిందని, గత ఆరేడు సంవత్సరాల కిందటే లబ్ధిదారుల పేరున బ్యాంకు రుణాలు ఇవ్వడంతో బ్యాకుల్లో తీసుకున్న రుణాలను చెల్లించాలని కోరుతూ లబ్ధిదారులకు బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తున్నాయని తెలిపారు. తమకు గృహాలు ఇంకా అప్పగించలేదు, రుణాలు ఎలా చెల్లిస్తామని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఖాతాల్లో వివిధ రూపాల్లో జమ అయిన నగదును టిడ్కో గృహం రుణం చెల్లింపుల కింద బ్యాంకు అధికారులు జమ చేసుకుంటున్నాయని వివరించారు. టిడ్కో గృహ లబ్దిదారుల కష్టాలు గుర్తించిన కూటమి ప్రభుత్వం నిలిచిన నిర్మాణాల పనులు ప్రారంభించటం, లబ్దిదారులకు బ్యాంకుల నుంచి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడం హర్షనీయమన్నారు. ఇందువల్ల లక్షలాది మంది లబ్దిదారులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉందన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం

### -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



ఆంధ్రప్రగతి డోన్ డిసెంబర్ 26: డిశంబర్ 26 న స్వాతంత్ర్య సమరయోధులు ఉద్దమ్ సింగ్ జయంతి మరియు సంఘ సేవకులు,స్వాతంత్ర్యసమరయోధులు మురళీధర్ దేవదాస్ ఆమ్టే జయంతి సందర్భంగాలిడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు ఉద్దమ్ సింగ్ జయంతి మరియు స్వాతంత్ర్యసమరయోధులు సంఘసేవకులు మురళీధర్ దేవదాస్ ఆమ్టే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారులిమన భారత స్వాతంత్ర్య సమరయోధుడు (వీరులలో అగ్రుడు) ఉద్దమ్ సింగ్ .శ్రీ మురళీధర్ దేవదాస్ (బాబా) ఆమ్టే డిసెంబర్ 26, 1914 జన్మించారు - స్వాతంత్ర్య సమరంలో పాల్గొనటమే కాక సంఘసేవకుడిగా ప్రసిద్ధిగాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా మారినాడు. కుష్టురోగుల సేవలకై చంద్రాపూర్ జిల్లాలో ఆనంద్‌వన్ ఆశ్రమాన్ని స్థాపించి అతను కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి 2008, ఫిబ్రవరి 9 న తన ఆశ్రమంలోనే మృతి చెందిన మహనీయుడు. అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అతడు చేసిన సేవలకు గుర్తింపుగా లభించాయి. బాబా ఆమ్టే గాంధీజీ సిద్ధాంతాలను నమ్మిన వ్యక్తి మాత్రమే కాదు, ఆ సిద్ధాంతాలను పూర్తిగా ఆచరించిన మహనీయుడు.ఆ సమయంలోనే గాంధీజీ బాబా ఆమ్టేకు అభయసాధక్ అనే బిరుదు ఇచ్చాడు. కుష్టురోగులకు, వారి సంక్షేమానికి ఇతను చేస్తున్న కృషి ఫలితమే ఆ బిరుదు.గాంధీజీ వలెనే స్వయంసమృద్ధి గ్రామాలు ఉండాలని ఆకాంక్షించాడు. గాంధీజీ బ్రిటీష్ వారిపై అహింసా పోరాటం జరిపినట్లే బాబా ఆమ్టే కూడా నర్మదా బచావో ఉద్యమంలో కూడా ప్రభుత్వ నిర్ణయానికి విరుద్ధంగా అహింసాయుత పోరాటం కొనసాగించాడు. ఇటువంటి మహానుభావులను అనుసరిస్తూ వారి అశయాలను ముందుకు తీసుకుపోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# "సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

### -కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ .



ఆంధ్ర ప్రగతి కర్నూలు డిసెంబర్ 26: సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు రేంజ్ లోని ( కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య ) నాలుగు జిల్లాల ప్రజలకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ తెలిపారు. ఏ బ్యాంకు వారు కూడా ఓటిపిలు అడగరన్నారు. తెలియని వ్యక్తులు ఎవరు అడిగినా కూడా చెప్పకూడదన్నారు. ఎవ్వరికి షేర్ చేయకూడదన్నారు. తెలియని లింకులు క్లిక్ చేయకూడదన్నారు. డిజిటల్ అరెస్ట్ లు అనేవి ఏమి లేవన్నారు. అవన్నీ సైబర్ నేరగాళ్ళు చేసే మోసాలన్నారు. అన్ లైన్ లో పెట్టుబడులు పెడితే అధిక మొత్తంలో డబ్బులు రెట్టింపు అవుతాయనే సైబర్ నేరగాళ్ళ మాటలు నమ్మి ప్రజలు మోసపోకూడదన్నారు. నకిలీ లోన్ యాప్స్ లో రుణాలు తీసుకోకూడదన్నారు. సులభంగా లోన్ పొందవచ్చని సామాజిక మాధ్యమాల ద్వారా లింకులు పంపుతారు, ఫోన్లు చేస్తారన్నారు. బ్యాక్ గ్రౌండ్ వెరఫికేషన్ లేకుండా, ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండానే లోన్ ఇస్తామంటే అనుమానించాలన్నారు. మీకు తక్కువ మొత్తం లోన్ ఇచ్చి, భారీ మొత్తం తిరిగి చెల్లించమంటారు. లేకపోతే, మీ గాలరీ లోని ఫోటోలు అశ్లీలంగా మార్ఫింగ్ చేసి, మీ ఫోన్ లోని బంధువులకూ, స్నేహితులకు పంపుతామని బెదిరిస్తారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే బాధిత ప్రజలు వెంటనే డయల్ 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభను జయప్రదం చేయండి



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 26: ఈనెల డిసెంబర్ 28వ తేదీ హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభను నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు దీనికి సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయం నందు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ మాట్లాడుతూ మార్క్సిజం లేని నిజం మావో ఆలోచన విధానం ప్రతిఘటన పోరాటాల లక్ష్యంగా నిర్మితమైన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు నూతన ప్రజాస్వామ్య విప్లవ సాధన కొరకు అలుపెరుగని పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాల భూములను నిరుపేదలకు పంచినటువంటి ఘనత విప్లవ పార్టీ అయినా సిపిఐ ఎంఎల్ పార్టీకి దక్కుతుందని ఆయన తెలిపారు దేశంలోని చీలికలుగా ఉన్న విప్లవ సంస్థలను పార్టీలను ఐక్యపరుస్తూ ఐక్య కార్యాచరణ ఐక్య ఉద్యమాలకు పూనుకున్నదని దీనిలో భాగంగానే రెండు న్యూ డెమోక్రసీ పార్టీలు 28వ తేదీన విలీనం అవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఐక్యత తోనే ఆగకుండా భవిష్యత్తులో ప్రతిఘటన పోరాటాలను మరియు వర్గ పోరాటాలను నిర్మించేందుకు ప్రజలను మరింత చైతన్యవంతులను చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు తమాయక్తం చేయాలని కార్యకర్తలను చైతన్య పరుస్తూ వర్గ పోరాటాలను చైతన్య పరచడానికి ఈ ఐక్య త మరింత దోహదపడుతుందని ఆయన తెలిపారు. ప్రకృతి వనరులను ప్రభుత్వ సంపదను కారు చౌక గా బడా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వినాశకర విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన తెలిపారు రెండు పార్టీల విలీన సభకు ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్ సింగ్ కట్కర్ హాజరవుతున్నారని తెలిపారు ఇంకా ఈ సమావేశానికి వేములపల్లి వెంకట్రా వెంకట్రామయ్యన సాదినేని వెంకటేశ్వరరావు చిట్టి పా టి వెంకటేశ్వర్లు ఓ డబ్లుజాతీయ కన్వీనర్ సంధ్య వై సాంబశివరావు చలపతిరావువు తదితరులు హాజరవుతారని తెలిపారు ఈ విలీన సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ గోడ పత్రికలు విడుదల చేసిన వారిలో సిపిఐ ఎం ఎల్ డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు ఐఎఫ్‌ఎస్సి ఉమ్మడి జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్బ ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం డివిజన్

# గిరిజన ఉప ప్రణాళిక నిధులను వినియోగించండి

### -గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 26: జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లోని గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గిరిజన అభివృద్ధి ఉప ప్రణాళిక పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 14 మండలాల్లోని 48 చెంచుగూడెంలలో నివాసం ఉంటున్న దాదాపు 53,000 మంది జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో మనసు పెట్టి కృషి చేయాలన్నారు. గిరిజన ఉప ప్రణాళిక కింద కేటాయించిన నిధులు, సంబంధిత పనుల ప్రగతి నివేదికలను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గిరిజన ఉప ప్రణాళిక క్రింద సూచించిన ప్రొఫార్మాలో పథకాల వారీగా లక్ష్యాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూరు, నందికొట్కూరు, కొత్తపల్లి, ప్యాపిలి మండలాల్లో అత్యధికంగా గిరిజన తెగలకు సంబంధించిన జనాభా ఉన్నారన్నారు.

పీఎం జన్మన్ కింద పక్కా ఇండ్లు, రోడ్ల అనుసంధానం, త్రాగునీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్స్, సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యుత్ కనెక్షన్లు, మొబైల్ టవర్స్, ఆధార్ సీడింగ్, జన్ ధన్ అకౌంట్ తదితర 11 అత్యవసర సదుపాయ కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెంచుగూడాల్లో 2063 పక్కా గృహాలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. పీఎం జన్మన్ కింద మంజూరైన 527 గృహాలకు గాను 11 మాత్రమే ప్రగతిలో ఉన్నాయని మిగిలిన వాటిని నిర్మించేందుకు లబ్ధిదారులను మోటివేట్ చేయడంతో పాటు గృహాలు నిర్మించి ఇచ్చే సంస్థలను గుర్తించాలని కలెక్టర్ హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్యను ఆదేశించారు. పాణ్యంలో 167, కొత్తపల్లిలో 171, శ్రీశైలంలో 122 ఇళ్లు అత్యధికంగా నిర్మించాల్సి ఉందని... అధికారుల బృందమంతా ఆయా ప్రాంతాలకు వెళ్లి గృహాల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భారత ప్రభుత్వం మంజూరు చేసిన పనుల్లో ప్రగతి చూపకపోతే నిధులు మంజూరు కావని కలెక్టర్ గుర్తు చేశారు.

పెచ్చెరువు, జానాల గూడెం, చింతలకుంట తదితర గూడాలకు రోడ్డు కనెక్టివిటీకి చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ అధికారులను సూచించారు. ఆరు గిరిజన ప్రాంతాల్లో వైద్య ఉపకేంద్రాలు లేవని మొబైల్ యూనిట్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో ని ఆదేశించారు. ఆత్మకూరు, వెలుగోడు ప్రాంతాలలో రెండు సంక్షేమ హాస్టల్ భవన నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. జానాల గూడెంలో నివసిస్తున్న 50 చెంచు కుటుంబాలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో 517 మందికి ఆధార్, 354 మందికి రేషన్ కార్డులు, 500 మందికి ఉపాధి జాబ్ కార్డులు, 734 మందికి ఎన్టీఆర్ వైద్య సేవా కార్డులు, 813 మందికి కుల ధ్రువీకరణ పత్రాలు, 1917 మందికి బీమా ప్రీమియం, 517 మందికి పెన్షన్ తో పాటు పిఎం కిసాన్, సీసీఆర్సీ కార్డ్స్ లేవని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే సమావేశానికి సూచించిన అంశాల్లో ప్రగతి కనపడాలన్నారు. జిల్లాలో చెంచుగూడాలలో వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేని పిల్లలు 33 శాతం ఉన్నారని పిల్లల ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఐటీడీఏ పిఓ శివ ప్రసాద్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, లీడ్ డిస్టిక్ మేనేజర్ రవీంద్ర కుమార్, సిపిఓ వేణుగోపాల్ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ 100 వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..!

### -నంద్యాల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరణ చేసిన పార్టీ శ్రేణులు.

### -మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలి.

### -జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు .






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 26: ప్రజా వ్యతిరేఖ విధానాలు అవాలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేఖంగా పోరాటాలు నిర్వహిస్తాం.సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలోప్రభుత్వాలను హెచ్చరించిన సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జెండాను ఆవిష్కరించడం జరిగింది. జండా ఆవిష్కరణ అనంతరం సిపిఐ నంద్యాల జిల్లా పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు పార్టీ కోసం పార్టీ కార్యాలయం కోసం ఎంతో కృషి చేసినటువంటి సలాం ఖాన్ ని సన్మానించడం జరిగిందని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఐ ఎస్ ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బెన్హార్ అంకన్న, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆగరాముడు ధనుంజయ్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, సిపిఐ గోస్పాడు మహానంది మండల కార్యదర్శులు బనగానపల్లె మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి స్వామి, నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రవి విష్ణు, ఇదే నాయకులు కార్యకర్తలు సిపిఐ పార్టీ ప్రయాసంగాల నాయకులు కార్మిక కర్షక నాయకులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య తీరేది ఎప్పుడో..?

**-దుర్గంధం మధ్య కాలనీవాసులు.**

**-చలనం లేని అధికార యంత్రాంగం.**

**-సీజనల్ వ్యాధులకు కేరాఫ్ అడ్రస్.**



**ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 26:** మహానంది గ్రామం పార్వతిపురం కాలనీలో డ్రైనేజీ కాలువలు చెత్తాచెదారంతో నిండి ముందుకు సాగే విధంగా లేకపోవడంతో, దుర్గంధం వెదజల్లుతుందని సోషల్ మీడియా, పలు పత్రికల్లో వార్త ప్రచురుతమైంది. మండలంలోని అధికారులు స్పందించకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. మండల అధికారులకు తెలిసిన కనీసం స్పందన లేదు. కాలనీవాసులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు.ఈ డ్రైనేజీలలో మురుగునీరు నిలిచిపోవడంతో, దోమలు ఆవాసం చేసుకుని వృద్ధి చెందుతున్నాయని, వీటివల్ల అనారోగ్యం బారిన పడాల్సి వస్తుందని,ఇళ్ల ముందు నుంచి వెళ్తున్న కాలువలో పారుదల లేక, డ్రైనేజీ మురుగునీరు దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్న జిల్లా యంత్రాంగం మాత్రం ఆ దిశగా దృష్టి సారించడం లేదు అని చర్చించుకుంటున్నారు. పార్వతిపురం కాలనీలో డ్రైనేజీ కాలవల్లో చెత్తాచెదారంతో మురుగునీరు నిలబడి పోవడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ మురుగు నీరు నిండిపోయి దోమలకు ఆవాసంగా మారి, సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని భయాందోళనలకు గురవుతున్నారు. ఎటు చూసినా చెత్త చెదారంతో పేరుకో పోయి దోమలకు ఆవాసంగా మారి మలేరియా, డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాపోతున్నారు. నెల రోజులుగా మురుగు పారకపోవడంతో, విపరీతమైన దుర్వాసన వస్తోందని. మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోందని, దీంతో రాకపోకలు సాగించాలంటే స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉన్నత అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, చెత్తాచెదారాన్ని తొలగించి, డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా కంప్యూటర్ పితామహుడు

# చార్లెస్ బాబేజ్ జయంతి వేడుకలు






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 26: నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు గురువారం నాడు కంప్యూటర్ పితామహుడు చార్లెస్ బాబేజ్ జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి, కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ముందుగా ఈ కార్యక్రమాన్ని కంప్యూటర్ పితామహుడు అయిన చార్లెస్ బాబేజ్ గారి చిత్ర పటానికి పూలదండ వేసి ,నమస్కరించుకుని కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.

కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈరోజు మనము ఫాదర్ ఆఫ్ ది కంప్యూటర్ అయిన చార్లెస్ బాబేజ్ జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాము. బాబేజీ ని "కంప్యూటర్ యొక్క తండ్రి"గా పరిగణిస్తారు ఈయన ఒక గణిత శాస్త్రజ్ఞుడు, తత్వవేత్త, ఆవిష్కర్త మరియు మెకానికల్ ఇంజనీర్, బాబేజ్ డిజిటల్ ప్రోగ్రామబుల్ కంప్యూటర్ భావనను రూపొందించారు అతను మొదటి మెకానికల్ కంప్యూటర్, డిఫరెన్స్ ఇంజిన్‌ను కనిపెట్టిన ఘనత పొందాడు, ఇది చివరికి మరింత సంక్లిష్టమైన ఎలక్ట్రానిక్ డిజైన్‌లకు దారితీసింది. ఆధునిక కంప్యూటర్ల యొక్క ముఖ్యమైన ఆలోచనలు అతని విశ్లేషణాత్మక ఇంజిన్‌లో కనిపిస్తాయి, జాక్వర్డ్ మగ్గం నుండి బహిరంగంగా అరువు తెచ్చుకున్న సూత్రాన్ని ఉపయోగించి ప్రోగ్రామ్ చేయబడింది. ఇప్పుడు ఉన్న జనరేషన్ లో ఎక్కువగా కంప్యూటర్ మీదనే ప్రతి ఒక్క పని నడుస్తుంది,ఎక్కువగా కంప్యూటర్ లానే ఉపయోగిస్తున్నారు. చార్లెస్ బాబేజ్ మొదట కంప్యూటర్స్ ని గణితంలో ఉన్న కాల్కులేషన్ వంటి వాటి కోసం వీటిని తయారు చేయడం జరిగింది. ఆయన ఎంతో కష్టపడి ఎన్నో విషయాలు తెలుసుకొని కంప్యూటర్ లను తయారుచేశారు,ఆయన కృషి వల్లనే మనం ఈరోజు వీటిని ఉపయోగించుకోగాలుగుతున్నం, ఇప్పుడు ఎక్కువగా ఉన్న కంప్యూటర్ రంగంలో మీరు కూడా ఆయనలాగే కష్టపడి మంచి స్థాయికి వెళ్లాలి అని కోరుకుంటున్నాను అని తెలిపారు. కళాశాల ఉపాధ్యాయులు శ్రీ వెంకట్రావు మాట్లాడుతూ.. మనం ఈ రోజున చార్లెస్ బాబేజ్ గారి జన్మదినోత్సవం కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని ఆయన డిసెంబర్ 26న 1791 వ సంవత్సరంలో జన్మించారు. ఈయనను ఫాదర్ ఆఫ్ ది కంప్యూటర్ గా పరిగణిస్తారు. ఆయన చేసిన కృషి ,పనుల వల్లనే మనం ఈ రోజున కంప్యూటర్స్ ని ఉపయోగించుకోగలుగుతున్నాం,అప్పటికి ఇప్పటికి ఎన్నో మార్పులు కంప్యూటర్ విభాగంలో వచ్చాయి . ఇప్పుడు కంప్యూటర్ రంగం ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు, అవి లేకపోతే ఏ పని జరగడం లేదు.కంప్యూటర్ విభాగంలో ఆయన అప్పటిలో నే ఎన్నో ఘనతలు ,అవార్డులు సాధించారు. బాబేజ్ చేసిన ఎన్నో కృషి, ఫలితాలకు చంద్రుని పైన ఒక బిలానికి బాబేజ్ బిలం అని పేరు పెట్టారు, అంతేకాకుండా చార్లెస్ బాబేజ్ ఇన్స్టిట్యూట్ అనే సంస్థను కూడా స్థాపించారు అని తెలిపారు.

కళాశాల ఉపాధ్యాయురాలు ప్రత్యూష గారు మాట్లాడుతూ చార్లెస్ బాబేజ్ గారి జన్మదిన కార్యక్రమాన్ని మనం ఈ రోజున జరుపుకుంటున్నాం ఆయన కంప్యూటర్ విభాగంలో ఎన్నో ఘనతలు మరియు కృషి చేశారు. మొదటగా ఈ కంప్యూటర్ ని కనుక్కోవడానికి కారణం ఆయన ఒక గణిత శాస్త్రజ్ఞుడు, అందులోని క్యాలిక్యులేషన్స్, మ్యాథమెటికల్ ప్రాబ్లమ్స్ వాటి కోసం కంప్యూటర్ ని కనుక్కోవడం జరిగింది, దీనివల్ల క్యాలిక్యులేషన్స్ చేయడం చాలా సులభం అవుతుంది. ఇప్పుడున్న జనరేషన్లో ఎక్కువగా కంప్యూటర్ విభాగమే నడుస్తోంది, కంప్యూటర్స్ లేకుండా ఏ పని జరగడం లేదు ఎటువంటి సమస్యలు అయినా కొన్ని సెకండ్స్ లోనే కంప్యూటర్స్ వల్ల జరిగిపోతున్నాయి,మనకి ఇప్పుడు ఎక్కువగా కంప్యూటర్ విభాగంలోనే ఏ పని అయినా జరుగుతుంది అని తెలిపారు. చివరగా ఈ కార్యక్రమం జాతీయ గేయ ఆలాపనతో ముగిసింది.

# చలితో ఉత్తరాది గజగజ

## దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

### రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం



న్యూడిల్లీ, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26: జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

# ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవలో అంతరాయం

### అసహనం వ్యక్తం చేసిన ప్రయాణికులు




న్యూడిల్లీ,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26: రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది. ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి. ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వట్లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది. మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని సూచించింది. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి. రెండు వారాల క్రితం కూడా ఇదే సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా తత్కాల్ బుకింగ్ సమయంలోనే సమస్య తలెత్తింది. తరచూ ఇలాంటి సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసహకానికి గురవుతున్నారు.

# ఖరీదైన కారుకు మంటలు

### 45 నిమిషాలు శ్రమించి మంటలు ఆర్పివేసిన సిబ్బంది



ముంబై,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26: మహారాష్ట్ర ముంబైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కోస్టల్ రోడ్‌లో కోట్ల ఖరీదైన లగ్జరీ లాంబోర్గినీ కారు మంటల్లో చిక్కుకుంది. బుధవారం రాత్రి 10:20 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని దాదాపు 45 నిమిషాలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. గుజరాత్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఆరెంజ్ కలర్ కారు క్యాబిన్‌లో మంటలు వస్తున్న వీడియోను వ్యాపార దిగ్గజం గౌతమ్ సింఘానియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఈ కారు ఖరీదు రూ.9 కోట్లు అని సమాచారం.

# జొమాటో బాయ్‌ను నిలదీసిన సుమిత్ హర్దియా

### దీపావళి రోజు రాముని వస్త్రాధరణలో డెలివరీ చేస్తారా..?



న్యూడిల్లీ, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26: దీపావళి రోజున రాముని వేషంలో వస్తారా?.. ఇది శాంటా క్లాజ్ వేషధారణలో ఉన్న ఓ ఫుడ్ డెలివరీ బాయ్‌కి ఎదురైన ప్రశ్న. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో.. క్రిస్మస్ కావడంతో శాంటా క్లాజ్ దుస్తులు వేసుకున్న ఓ జొమాటో డెలివరీ బాయ్ వినియోగధారులకు ఫుడ్ సప్లయ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హిందూ జాగరన్ మంచ్ ఇండోర్ అధ్యక్షుడు సుమిత్ హర్దియా అతడిని అడ్డుకున్నారు. మీరు శాంటా క్లాజ్‌లా దుస్తులు ధరించి ఆర్డర్‌ని డెలివరి చేస్తున్నారా అని ప్రశ్నించాడు. దీంతా ఆ ఏజెంట్ అవునని చెప్పాడు. ఇలాగే దీపావళి పండుగ నాడు ఎప్పుడైనా రాముని వేశం వేసుకుని ప్రజల ఇండ్లకు వెళ్లారా అని నిలదీశారు. లేదని, కానీ ఇప్పుడు మాత్రం కంపెనీ ఆదేశాలతోనే ఈ దుస్తులు ధరించాలని, ప్రజలకు సందేశం ఇవ్వాలని చెప్పిందని డెలివరీ బదులిచ్చారు. అనంతరం ఆ దుస్తులను అతడు విప్పేశాడు. మనం హిందువులం. ఇలాంటి దుస్తులు వేసుకుని పిల్లలకు ఏం సందేశం ఇస్తున్నామని సుమిత్ ప్రశ్నించారు. అలాంటి సందేశం ఏదైనా ఇవ్వాలనుకుంటే శాంటాక్లాస్ దుస్తులు వేసుకోవడం తప్పనిసరా అన్నారు. అలాంటప్పుడు భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజావ్‌లా కూడా దుస్తులు ధరించాలని తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నది.

# రేవంత్‌కు సోఫా పంపాల్సిందే

### ఎక్స్ వేదికగా అంబటి సెటైర్లు

గుంటూరు,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26: ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలపై తరచూ విమర్శలు చేసే వైసీపీ నేత అంబటి రాంబాబు ఈసారి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. సినీ ప్రముఖులు ఆయనతో భేటీ అయిన టైంలో ఓ సెటైరిక్ పోస్టు పెట్టారు. ఎక్స్ వేదికగా పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందేనంటూ రాసుకొచ్చారు. పుష్ప-2లో 'సోఫా' సీన్స్ ఉంటాయి. తనకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను కొనేందుకు, తనకు అనుకూలంగా పని చేసే వాళ్లకు పుష్పరాజ్ 'సోఫా' పంపిస్తుంటారు. అందులో భారీ స్థాయిలో డబ్బు ఉంచి పంపిస్తుంటారు. అదే అంశాన్ని అంబటి రాంబాబు ప్రస్తావించారు. అంటే డబ్బులు ఇస్తే సినిమా ఇండస్ట్రీ సమస్యలు పరిష్కరిస్తామంటూ అర్థం వచ్చేలా ఆయన ఈ ట్వీట్ చేశారు. సంధ్య థియేటర్ కేసులో మొదటి నుంచి అల్లు అర్జున్‌ను వైసీపీ వెనకేసుకొచ్చింది. అల్లు అర్జున్‌ను అనవసరంగా రేవంత్ ప్రభుత్వం అరెస్టు చేసిందని ఆరోపించింది. ఇందులో ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పాత్ర ఉందని విమర్శలు కూడా చేసింది.

# ఇండియాలో కూటమి భగ్గుమన్న విభేదాలు

## ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?



న్యూడిల్లీ, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26: ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

# విద్యుత్ ఛార్జీల పాపం జగన్‌దే

### జెన్‌కోను సర్వనాశనం చేసారు -విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి



అమరావతిఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ హయాంలోనే ఆంధప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఏపీ జెన్‌కో) సర్వనాశనం అయ్యిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై జగన్ ధర్నాకు పిలుపునిచ్చారని ఆయన విమర్శించారు. ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ రెడ్డిదే అని, సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయని ఆయన ఎద్దేవా చేశారు. రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని జగన్ ఈఆర్సీని కోరారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. 'తుగ్లక్ చర్యల్లో వైఎస్ జగన్ మరో మైలురాయి దాటారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారు. ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే. సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి. పీపీఏల రద్దు, సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి విద్యుత్ లోటుకు కారణం అయ్యారు. జగన్ హయాంలోనే ఏపీ జెన్కో సర్వనాశనం అయ్యింది. రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని జగన్ ఈఆర్సీని కోరారు. నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. జగన్ హయాంలోనే వసూళ్లకు డిస్కంలు అనుమతి కోరాయి. వాయిదా వేస్తూ కమిషన్ ముగిసే మూడు రోజుల ముందుగా వసూళ్లకు ఆదేశాలు ఇచ్చారు' అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

# కేడర్‌ను కాపాడుకునే యత్నం

## కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందన్న ప్రచారం - కొత్త ఎత్తులతో ప్రజల్లోకి వెళ్లేలా వైకాపా అడుగులు

అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26:
ఆంధ్రప్రదేశ్‌లో ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ ఘోరంగా పరాజయం పాలయ్యాక ఇప్పుడు మళ్లీ తమదే అధికారం అంటూ..ఆ పార్టీ నేతలు బల్లగుద్ది చెబుతున్నారు. పార్టీ అధినేత కూడా కూటమి ప్రభుత్వానికి కాలంచెల్లిందని విమర్శలుచేస్తున్నారు. ఆరునెలల్లోనే ప్రభుత్వం అప్రతిష్టను మూటకట్టుకుందని, అన్నిరంగాల్లోనూ విఫలంఅయ్యిందని విమర్శలుచేస్తోంది. జనవరి నుంచి నియోజకవర్గాల బాట పట్టాలని వైసీపీ అధినేత జగన్ నిర్ణయించుకున్నారు. దీనికి తగ్గట్టుగానే కేడర్, లీడర్‌లను సమాయత్తం చేసేందుకు అదిగో ఎన్నికలు అన్నట్టు ప్రచారం చేస్తోంది. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ఉంది. దీనిపై జేపీసీ స్టడీ చేస్తోంది. అది వచ్చే పార్లమెంట్ సమావేశాలకు ఆమోదం పొందుతుంది. అది అమోదం పొంది అమల్లోకి వస్తే మాత్రం 2027లోనే ఎన్నికలు వస్తాయని వైసీపీ చెబుతోంది. అధినేత నుంచి గల్లీ లీడర్ వరకు అంతా అదే ప్రచారం చేస్తున్నారు. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ నుంచి ఇంకా చాలా మంది వైసీపీ నేతలు తేరుకోలేక పోతున్నారు. అలాంటి తీర్పు ఎలా ఇచ్చారనే మథనపడుతున్నారు. మరికొందరు కూటమి పార్టీల్లో ఏదో పార్టీలో చేరిపోవాలనే ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ఆ పని చేశారు కూడా. కొన్ని నియోజకవర్గాల్లో ఇన్ఛార్జ్‌లు లేకపోవడంతో ఎవరితో నడవాలో తెలియని పరిస్థితిలో కేడర్ ఉంది. ఇలాంటి స్థితిని హ్యాండిల్ చేయలేకుంటే పార్టీకి భారీగా డ్యామేజ్ తప్పదని గ్రహించిన వైసీపీ ఇదిగో ఎన్నికలు అంటూ ప్రచారం చేస్తోంది. ఒక వేళ 2027లో ఎన్నికలు జరిగితే ఇంకా మూడేళ్లే నాలుగేళ్లే ఉందని నేతలంతా జనంలో ఉంటారని వైసీపీ ఎ÷-లాన్. కేడర్‌లో కూడా ఉత్సాహం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాలతో దేశ చరిత్రలోనే అతి పెద్ద విజయాన్ని అందుకున్న ఆ పార్టీ ఐదేళ్లు తిరిగే సరికి 11 స్థానాలకు పరిమితం అయింది. ఈ షాక్‌లో ఉన్న కేడర్‌ను, పక్క పార్టీల వైపు చూస్తున్న లీడర్‌ను తమతో ఉంచుకునేందుకు ఎన్నికల పాట అందుకుంది. జమిలీ ఎన్నికలు 2027లోనే వస్తాయని అప్పటి కూటమిపై వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంటుందని నూరి పోస్తోంది. దీన్నే జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో పగ్గాలు చేపట్టి ఆరు నెలలు అవుతోంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తూ వస్తోంది.



మరోవైపు పారిశ్రామికవేత్తలను రాష్ట్రంవైపు తిప్పుకునేందుకు పాట్లు పడుతోంది. అమరావతిని పట్టాలు ఎక్కిస్తోంది. హామీల అమలు విషయంలో మాత్రం కాస్త తడబాటు ఉంది. దీన్నే వైసీపీ తమకు అనుకూలంగా మార్చుకుంటోంది . ప్రజల్లో వ్యతిరేకత మరింతగా పెంచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మధ్య కాలంలోనే రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోలు సరిగా జరగడం లేదని ధర్నాలు చేపట్టింది. విద్యుత్ ఛార్జీలపై కూడా నిరసనలు చేసేందుకు సిద్ధమైంది. ఇలా వివిధ సమస్యలు ప్రజల్లోకి తీసుకెళ్తూనే... గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నగదు బదిలీ పథకాలను గుర్తు చేస్తోంది. ఇప్పుడు వాటిని కూటమి ప్రభుత్వం ఆపేసిందన్న ప్రచారానికి తెరతీసింది. అందుకే అప్పట్లో జగన్ ఉండి ఉంటే అనే ప్రచారం తీసుకొచ్చింది. అది పెద్దగా వర్కౌట్ కాలేదు. నియోజకవర్గాల పునర్విభజన కంటే ముందే ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తే పార్టీ మారే వారి ఆలోచన కూడా మార్చవచ్చని చెబుతున్నారు.
కూటమి హౌస్‌ఫుల్ అయినందున వైసీపీ నుంచి దూకేందుకు సిద్ధంగా ఉన్న వాళ్లు తగ్గుతారని ఎ÷-లాన్. ఇలా నలువైపులా ఆలోచించిన వైసీపీ 2027లోనే ఎన్నికలు రాబోతున్నాయని కచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని ప్రచారం చేస్తోంది. ఇప్పటి వరకు ఈ ప్రచారం ఎంపీలు, కింది స్థాయి నాయకులు మాత్రమే చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఏకంగా అధ్యక్షుడు జగన్ అందుకున్నారు. పులివెందులలో పర్యటించిన జగన్ 2027లో ఎన్నికలు వస్తాయని వైసీపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అమలు చేయలేదని హామీలు ఇచ్చిన ఇప్పుడు ప్రజల వ్యతిరేకత ఎదుర్కొంటున్న చంద్రబాబు సర్కారుకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పులివెందుల పర్యటనలో భాగంగా ఆయన కడప నేతలు, కార్పొరేటర్ల, కీలక నేతలతో సమావేశమయ్యారు. జిల్లా, రాష్ట్ర రాజకీయాలు, పార్టీ బలోపేతంపై చర్చించారు. కష్టాలు శాశ్వతం కావని.. పార్టీని అంటిపెట్టుకున్న వాళ్లకు భవిష్యత్‌లో గుర్తింపు ఉంటుందని జగన్ అన్నారు. ఇలాంటి టైంలో వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని నేతలకు సూచించారు. దేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేశామని అన్నారు. కేవలం అబద్ధాలు చెప్పలేకపోవడంతోనే ప్రతిపక్షంలో కూర్చున్నా మన్నారు జగన్. ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటారని గత ప్రభుత్వంతో ఈ ప్రభుత్వం పని తీరును పోల్చి చూస్తారని అన్నారు. 2027లో జరిగే ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మహాకుంభమేళాకు భారీగా ఏర్పాట్లు

## ముఖ్య అతిథుల కోసం ప్రత్యేకంగా విభాగాలు - అడర్ టన్నెట్ డ్రోన్లతో ప్రమాదాల నివారణ చర్యలు

అలహాబాద్,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26:
మహాకుంభమేళ.. 12 ఏళ్లకు నిర్వహించే వేడుక. సాధువులు, భక్తులు, పర్యాటకులు భారీగా కుంభమేళాకు తరలివస్తారు. ఈసారి 45 కోట్ల మంది రావచ్చనే అంచనాల మేరకు యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. .అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ఈ వేడుకను విజయవంతం చేసేందుకు ఈసారి విరివిగా ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు ఉత్తరప్రదేశ్ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రత్యేకంగా హైఎండ్ టెక్నాలజీని వాడుతున్నారు. అండర్ వాటర్ డ్రోన్లను అందుబాటులోకి తెస్తున్నారు. సీసీ కెమెరా నిఘా నేత్రాలు ఎటూ వుంటాయి. ఐతే ఈసారి సరికొత్తగా అండర్‌వాటర్ డ్రోన్లను వినియోగించబోతున్నారు. ట్రయిల్స్ కూడా నిర్వహించారు.ఎవరైనా నీళ్లలో మునిగిపోతే వెంటనే గుర్తించే వారిని కాపాడేలా అండర్ వాటర్ డ్రోన్లను వినియోగంలోకి తెస్తున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లో పర్యాటకుల వసతి సహా భద్రత కోసం పకడ్బందీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తలెత్తకుండా .. మహాకుంభమేళ-2025ని విజయవంతం చేసేలా చర్యలు చేపడుతున్నారు
అధికారులు.ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించనున్న మహా కుంభ మేళా 2025 సందర్భంగా భారతదేశం నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు అలాగే భారీ సంఖ్యలో సెలబ్రేటీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ మహా కుంభమేళాలో పాల్గొనే ప్రముఖులందరికీ ఆహ్లాదకరమైన అనుభూతిని



అందించడానికి, వారి బస, ఇతర ప్రోటోకాల్‌లకు సంబంధించిన సౌకర్యాలు కల్పించడానికి సన్నాహాలు చేయబడ్డాయి. మహాకుంభమేళా 2025 మొదటి ప్రధాన స్నానోత్సవం (పుష్య మాసం పౌర్ణమి) నుండి అంటే 13 జనవరి 2025న ప్రారంభమవుతుంది. చివరి ప్రధాన స్నానోత్సవం (మహాశివరాత్రి) 26 ఫిబ్రవరి 2025న జరగనుంది. ఈ మహా కుంభ మేళాను మొత్తం 45 రోజుల పాటు నిర్వహించనున్నారు.మహా కుంభమేళా జరిగే సమయంలో యాత్రికులు, పర్యాటకులు, భారతదేశం, విదేశాల నుంచి ప్రముఖులు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు వస్తారు. జాతర ప్రాంతంలో విశిష్ట/అతి విశిష్ట వ్యక్తుల రాక సమయంలో సౌలభ్యం కోసం, 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూం ఏర్పాటు చేయబడింది. ఇక్కడ అధికారులు, ఉద్యోగులు మోహరించనున్నారు. జాతరకు వచ్చే ప్రముఖుల ప్రోటోకాల్ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ స్థాయిలో ముగ్గురు అదనపు జిల్లా మెజిస్టేట్లు, ముగ్గురు డిప్యూటీ జిల్లా మెజిస్టేట్లు, ముగ్గురు నాయబ్ తహసీల్దార్లు, నలుగురు అకౌంటెంట్లను నియమించారు. దీనితో పాటు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను మొత్తం 25 సెక్టార్‌లలో సెక్టార్ మేజిస్ట్రేట్‌లుగా నియమించారు. వారు వారి సంబంధిత రంగాలలో ప్రోటోకాల్ ఏర్పాట్లను నిర్ధారిస్తారు. ప్రత్యేక ప్రముఖులకు ప్రోటోకాల్ ప్రకారం మహా కుంభ మేళా -2025 సందర్భంగా 50 మంది టూరిస్ట్ గైడ్‌లను , ఇతర సహాయక సిబ్బందిని నియమించడం కూడా జరుగుతుంది. జాతరకు వచ్చే ప్రముఖులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు జాతర ప్రాంతంలో ఐదు చోట్ల 250 టెంట్ల సామర్థ్యంతో సర్క్యూట్ హౌస్ లను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే విశిష్ట, అతి విశిష్ట ప్రముఖుల సౌకర్యార్థం టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 110 కాటేజీలతో కూడిన టెంట్ సిటీ, ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారు. 2200 కాటేజీలతో టెంట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. దీని బుకింగ్ ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ద్వారా చేయబడుతుంది. దీనిని వెబ్‌సైట్ ద్వారా నావిగేట్ చేయవచ్చు. నదిలో స్నానానికి ఘాట్ సిద్ధం చేయడమే కాదు.. జెట్టీ, మోటారు బోటు సౌకర్యం కల్పించనున్నారు. జాతర ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన మొత్తం 15 శాఖలు తమ సొంత శిబిరాలను నిర్మించుకున్నాయి, వీటిలో శాఖల అధికారులు రాక బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన మొత్తం 21 శాఖలు జాతర ప్రాంతంలో తమ సొంత శిబిరాలను ఏర్పాటు చేశాయి, అందులో డిపార్ట్‌మెంటల్ అధికారులు వచ్చే సమయంలో బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అంతేకాదు జిల్లా పరిపాలన అధికారులు ప్రయాగ్‌రాజ్‌లో అందుబాటులో ఉన్న 21 అతిథి గృహాలలో వీఐపీలు వసతి కోసం మొత్తం 314 గదులను ఏర్పాటు చేశారు.

## హిమాచాల్, కాశ్మీర్‌లపై

# దట్టమైన మంచుదుప్పటి

### మంచు కారణంగా జాతీయ రహదారుల మూసివేత

న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26:
హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్‌లపై దట్టమైన మంచు దుప్పటి పరుచుకుంది. దట్టమైన మంచుతో పలు జాతీయ రహదారులను మూసివేసినట్లు అధికారులు ప్రకటించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులతో పాటు సుమారు 266 రహదారులు మూసివేయబడ్డాయి. మూసివేసిన 266 రహదారుల్లో సిమ్లాలో 123, లాహౌల్‌లో 36, స్పితి, కులులో 25 ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడిందని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. హిమాచల్‌ప్రదేశ్‌లో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ విభాగం (ఐఎండి) 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది. దట్టమైన పొగమంచు ఉండే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో వారాంతంలో వర్షం, మంచు కురిసే



అవకాశం ఉందని హెచ్చరించింది.ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో భారీ హిమపాతం కురిసింది. త్యుని-చక్రతా-ముస్సోరి జాతీయ రహదారిపై 30 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. రాష్ట్రంలోని ధరణాధర్-కోటి కనసర్ రహదారిపై భారీ మంచుతో ఢిల్లీ నుండి వచ్చిన ఇద్దరు పర్యాటకులు చిక్కుకుపోయారని స్థానిక మీడియా తెలిపింది. ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లోనూ దట్టమైన మంచు కమ్మేసింది. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇకపోతే చలి తీవ్రతతో ఉత్తర భారతం గజగజలాడుతోంది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. జలాశయాలు గడ్డకట్టుకుపోయాయి. నీటి సరఫరా గొట్టాల్లో నీరు గడ్డకట్టేస్తోంది. శ్రీనగర్‌లో మైనస్ 7.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రెండ్రోజుల్లో ఇది మరో 2-3 డిగ్రీల వరకు తగ్గిపోతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. కశ్మీర్‌లో అత్యంత చల్లగా ఉండే 40 రోజుల కాలం ఈ నెల 21న ప్రారంభమైంది. అప్పటి నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉంటున్నాయి. అమర్‌నాథ్ యాత్రకు బేస్‌క్యాంపు అయిన పహల్గామ్‌లో మైనస్ 8.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంది. రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. పశ్చిమ రాజస్థాన్‌లోని పలు ప్రాంతాలకు అత్యంత చల్లని రోజుగా బుధవారం నిలిచిపోయింది. పంజాబ్, హరియాణాల్లోనూ శీతల గాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దిల్లీని పొగమంచు కప్పేసింది. దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున 9.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంచు దట్టంగా కురుస్తూ.. 100 మీటర్ల దూరంలో ఉన్న వాహనాలు కూడా కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. వాయు నాణ్యతా సూచీ (ఏక్యూఐ) 334గా నమోదైంది.

## మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. ఈ వివాహం గురువారం నాడు హైదరాబాద్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి విచ్చేసిన చంద్రబాబు వధూవరులు ఆర్యా పాన్య, వెంకట శ్రీ నలిన్‌ను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న కొత్త దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ఇండియాలో కూటమి భగ్గుమన్న విభేదాలు

## ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26:
ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్



పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

# వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించిన కేంద్రం!

**రాజకీయాలకు అతీతంగా తీవ్ర విచారం వ్యక్తం చేసిన నేతలు**

**శుక్రవారం ఉదయం 11 గంటలకు కేంద్ర క్యాబినెట్ భేటీ**

**పూర్తి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం చెందారు. ఆయన మృతి రాజకీయాలకు అతీతంగా అందరినీ విషాదానికి గురిచేసింది. మన్మోహన్ మృతి నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది.
రేపటి (డిసెంబరు 27) ప్రభుత్వ కార్యక్రమాలన్నింటినీ రద్దు చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో కేంద్ర క్యాబినెట్ సమావేశం కానుంది. కాగా, మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని నిర్ణయించారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు: ఏపీ సీఎం చంద్రబాబు



భారత మాజీ ప్రధాని, దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. భారత మాజీ ప్రధాని, పేరెన్నికగన్న ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ ఇక లేరని తెలిసి తీవ్ర విచారానికి గురయ్యానని చంద్రబాబు తెలిపారు. మేధావి, రాజనీతిజ్ఞుడు అయిన మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతిరూపం అని అభివర్ణించారు. 1991లో ఆర్థికమంత్రిగా ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చినప్పటి నుంచి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించే వరకు దేశానికి అవిశ్రాంతంగా సేవలు అందించారని, కోట్లాది మంది ప్రజల జీవితాలను దారిద్ర్యం నుంచి బయటికి తీసుకువచ్చారని కొనియాడారు. ఆయన మృతి దేశానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి, సన్నిహితులు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలియజేసుకుంటున్నానని చంద్రబాబు వివరించారు

# దేశం దుఃఖిస్తోంది...

## మన్మోహన్ మృతిపై ప్రధాని మోదీ స్పందన



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విశిష్ట నేతల్లో ఒకరైన మన్మోహన్ కన్నుమూయడం పట్ల దేశం దుఃఖిస్తోంది అంటూ మోదీ ట్వీట్ చేశారు. నిరాడంబరమైన కుటుంబం నుంచి వచ్చి ఎంతో ఎత్తుకు ఎదిగిన మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్తగా పేరు తెచ్చుకున్నారని మోదీ కొనియాడారు. ఆర్థిక మంత్రి సహా, వివిధ హోదాల్లో పనిచేశారని, అనేక ఏళ్లుగా మన దేశ ఆర్థిక రంగంపై ఆయన బలమైన ముద్ర వేశారని కీర్తించారు. పార్లమెంటు సభ్యుడిగా, ఏదైనా అంశంలో జోక్యం చేసుకున్నారంటే అందులో ఎంతో వివేకంతో కూడిన ఆలోచన ఉండేదని మోదీ వివరించారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు మన ప్రధానిగా ఆయన విస్తృతమైన కృషి చేశారని కొనియాడారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో తాను గుజరాత్ సీఎంగా ఉన్నానని, ఆ సమయంలో తనతో క్రమం తప్పకుండా మాట్లాడేవారని మోదీ గుర్తుచేసుకున్నారు. పాలనకు సంబంధించి అనేక అంశాలపై తాము మాట్లాడుకునేవారమని, ఆయన మాటలో విజ్ఞానం, నడవడికలో వినయం కనిపించేవని తెలిపారు. ఈ విషాద సమయలో ఆయన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, సన్నిహితులకు, అసంఖ్యాక అభిమానులకు సంతాపం తెలియజేసుకుంటున్నానని మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# ఖరీదైన కారుకు మంటలు

**45 నిమిషాలు శ్రమించి**

**మంటలు ఆర్పివేసిన సిబ్బంది**



ముంబై,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26:
మహారాష్ట్ర ముంబైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కోస్టల్ రోడ్‌లో కోట్ల ఖరీదైన లగ్జరీ లాంబోర్గినీ కారు మంటల్లో చిక్కుకుంది. బుధవారం రాత్రి 10:20 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని దాదాపు 45 నిమిషాలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. గుజరాత్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఆరెంజ్ కలర్ కారు క్యాబిన్‌లో మంటలు వస్తున్న వీడియోను వ్యాపార దిగ్గజం గౌతమ్ సింఘానియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఈ కారు ఖరీదు రూ.9 కోట్లు అని సమాచారం.

# జొమాటో బాయ్‌ను నిలదీసిన సుమిత్ హర్దియా

**దీపావళి రోజు రాముని వస్త్రాధరణలో డెలివరీ చేస్తారా..?**



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26: : దీపావళి రోజున రాముని వేషంలో వస్తారా?.. ఇది శాంటా క్లాజ్ వేషధారణలో ఉన్న ఓ ఫుడ్ డెలివరీ బాయ్‌కి ఎదురైన ప్రశ్న. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో.. క్రిస్మస్ కావడంతో శాంటా క్లాజ్ దుస్తులు వేసుకున్న ఓ జొమాటో డెలివరీ బాయ్ వినియోగధారులకు ఫుడ్ సప్లయ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హిందూ జాగరన్ మంచ్ ఇండోర్ అధ్యక్షుడు సుమిత్ హర్దియా అతడిని అడ్డుకున్నారు. మీరు శాంటా క్లాజ్‌లా దుస్తులు ధరించి ఆర్డర్‌ని డెలివరి చేస్తున్నారా అని ప్రశ్నించాడు. దీంతా ఆ ఏజెంట్ అవునని చెప్పాడు. ఇలాగే దీపావళి పండుగ నాడు ఎప్పుడైనా రాముని వేశం వేసుకుని ప్రజల ఇండ్లకు వెళ్లారా అని నిలదీశారు. లేదని, కానీ ఇప్పుడు మాత్రం కంపెనీ ఆదేశాలతోనే ఈ దుస్తులు ధరించాలని, ప్రజలకు సందేశం ఇవ్వాలని చెప్పిందని డెలివరీ బదులిచ్చారు. అనంతరం ఆ దుస్తులను అతడు విప్పేశాడు. మనం హిందువులం. ఇలాంటి దుస్తులు వేసుకుని పిల్లలకు ఏం సందేశం ఇస్తున్నామని సుమిత్ ప్రశ్నించారు. అలాంటి సందేశం ఏదైనా ఇవ్వాలనుకుంటే శాంటాక్లాస్ దుస్తులు వేసుకోవడం తప్పనిసరా అన్నారు. అలాంటప్పుడు భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్‌లా కూడా దుస్తులు ధరించాలని తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నది.

# కూటమి తప్పుడు ప్రచారం వల్లే ఓడాం

**- జైల్లో పెట్టుకుంటావా పెట్టుకో...చూసుకుంటాం - పార్టీ సమావేశంలో మాజీమంత్రి రోజా సవాల్**

నగరిఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26:
ఎన్నికల్లో తప్పులు చేసి మనం ఓడిపోలేదు.. కూటమి ప్రభుత్వ తప్పుడు ప్రచారం వల్ల ఓడిపోయాం అని మాజీమంత్రి, నటి రోజా అన్నారు. ఈసారి కచ్చితంగా మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అని పార్టీ శ్రేణులకు ఆమె ధైర్యం చెప్పారు. ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత ఆర్కే రోజా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం నగరిలో జరిగిన వైఎస్సార్ సిపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఏపీ సిఎం చంద్రబాబునుద్దేశించి 'జైల్లో పెడతావా..? పెట్టుకో.. కేసులు పెడతావా? పెట్టుకో.. ఉద్యోగాలు తీసేస్తావా తీసేసెయ్..! ' అని సవాల్ విసిరారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది.. వడ్డీతో సహా తిరిగి ఇస్తామని' ఆమె కూటమి ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు. ఈ ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడ్డ కార్యకర్తల పేర్లను గుడ్ బుక్‌లో రాసి పెట్టుకుంటాం.. వారిని గుర్తుపెట్టుకుంటామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు



ఉద్యోగస్తులందరూ ఎగిరెగిరి పడ్డారు.. మన ప్రభుత్వాన్ని దించేంతవరకు ఉద్యోగులందరూ కంకణం కట్టుకొని పనిచేశారు. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో వారే నరకయాతన అనుభవిస్తున్నారు. పవన్ కల్యాణ్‌కు, చంద్రబాబుకు, లోకేష్ కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. ఏపీ యువతకు ఉద్యోగాలు రాలేదు రోజా ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆమె.. మనం తప్పులు చేసి ఓడిపోలేదు.. ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ఆలీబాబా ఆరడజను దోంగల్లా మారిందని విమర్శించారు. ఏపీ ప్రజలకు నరకం అంటే ఎంటో కూటమి ప్రభుత్వం చూపిస్తుందన్నారు.. జగన్‌ను ఓడించి తప్పుచేశామని ప్రజలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.. పశ్చాత్తాప పడుతున్నారని వ్యాఖ్యానించారు.. సంపద సృష్టిస్తా అని చెప్పిన చంద్రబాబు అప్పుల మీద అప్పులు సృష్టిస్తున్నారు? ఎన్నికల ప్రచారంలో పచ్చ చొక్కాలు వేసుకుని, పచ్చ చీరలు కట్టుకుని నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ టిడిపి నేతలు అబద్దాలు చెప్పారని ఆమె మండిపడ్డారు. జగన్ బిజినెస్ మాన్ గా, పార్టీ అధినేతగా, ఫ్యామిలీ మెన్ గా సక్సెస్ అయిన వ్యక్తి అని ఆమె అభివర్ణించారు. మరోవైపు పార్టీ కీలక నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్దేశించి మన పార్టీలోని కొందరు చేసిన దిగజారుడు రాజకీయాల వల్ల ఎప్పుడూ అత్యధిక స్థానాలు గెలిచే జిల్లాలో ఈసారి గెలవలేకపోయామన్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా భుమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుప్పంతో సహా 14 స్థానాలను గెలుస్తామని రోజా ధీమా వ్యక్తం చేశారు.

# అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

**మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి**

**డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి**

**చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు**

**సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

**ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు**

హైదరాబాద్,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 26:
కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి







విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు.
'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు.

# నిర్దోషిగా బయటకు వస్తా : జానిమాస్టర్



లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై జానీ మాస్టర్ క్లారిటీ ఇచ్చాడు. మీడియాలో వస్తున్న వార్తలు అబద్ధం. న్యాయస్థానంపై నాకు నమ్మకం ఉంది. న్యాయస్థానంలో న్యాయం ఉంది కాబట్టే ఈరోజు ఇలా నేను బయటకు వచ్చి నా పని నేను చేసుకుంటున్నాను అని పేర్కొన్నారు. నా మనసుకు తెలుసు ఏం జరిగిందని.. ఆ దేవుడికి తెలుసు. నా విషయంలో తీర్పును న్యాయం స్థానం నిర్ణయిస్తుంది. న్యాయస్థానం నుంచి నేను నిర్దోషిగా బయటికి వస్తాను. ఆరోజు అందరి ముందుకు వచ్చి మాట్లాడుతాను. నేను ఇప్పుడు నిందితుడిని మాత్రమే. నాకు తెలిసింది ఒక్కటే విద్య. డాన్స్‌తో మిమల్ని ఎంటర్‌టైన్ చేయడం. మీ అందరి దీవెనల వల్లనే నేను ఇప్పుడు ఈ స్థానంలో ఉన్నాను.. మీ అందరిని అలరించడానికి కష్టపడతాను.. మీ ప్రేమ ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను అని ఆయన చెప్పుకొచ్చారు.

# ప్రేక్షకుల ముందుకు వస్తున్న అనగనగా ఒక రాజు

## నవీన్ పొలిశెట్టి ప్రీవెడ్డింగ్ వీడియో రిలీజ్



జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో హీరోగా సూపర్ బ్రేక్ అందుకోవడమే కాకుండా.. తన ఫ్యాన్ బేస్‌ను అమాంతం పెంచేసుకున్నాడు నవీన్ పొలిశెట్టి. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్‌పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు. చాలా రోజుల తర్వాత నవీన్ పొలిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రీ వెడ్డింగ్ వీడియో లాంచ్ చేశారు మేకర్స్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

# నాకు సీఎం అయ్యే అవకాశం వచ్చింది... కానీ తిరస్కరించా :సోనుసూద్



బాలీవుడ్ స్టార్ నటుడు, రియల్ హీరో సోను సూద్. కరోనా కష్టకాలంలో తన పెద్ద మనసు చాటుకున్న విషయం తెలిసిందే. ఎంతో మందికి తనవంతు సాయం చేసి రియల్ హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఆ సమయంలో నెటిజన్లు సైతం సోనూని దేవుడిలా ట్రీట్ చేశారు. ఈ క్రమంలో సోను సూద్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం కూడా జరిగింది. ఆ ప్రచారంపై సోను సూద్ తాజాగా స్పందించారు. మూవీ ప్రొమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోను సూద్ మాట్లాడుతూ.. కొవిడ్ సమయంలో ప్రజలకు సాయం చేసినందుకు గానూ తనకు సీఎం, డిప్యూటీ సీఎం, రాజ్యసభ సభ్యుడు అయ్యే అవకాశాలు వచ్చాయని తెలిపారు. అయితే, ఆ అభ్యర్థనలను తాను సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పుకొచ్చారు. 'నాకు సీఎం ఆఫర్ వచ్చింది. నేను నిరాకరించడంతో డిప్యూటీ సీఎంని చేస్తానని చెప్పారు. జాతీయ నాయకులు నాకు రాజ్యసభ సీటు కూడా ఆఫర్ చేశారు. అయితే, ఆ ఆఫర్లను నేను తిరస్కరించాను. స్వేచ్ఛను కోల్పోవడం నాకు ఇష్టం లేదు. అందుకే రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నా' అని ఈ రియల్ హీరో తెలిపారు. ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారని సోను సూద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 'ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారు. ఒకటి డబ్బు సంపాదించడం కోసం లేదా అధికారం కోసం. వాటిలో దేనిపైనా నాకు ఆసక్తి లేదు. ప్రజలకు సాయం చేయడం కోసం రాజకీయాల్లోకి రావాలనుకుంటే.. అది నేను ఇప్పటికే చేస్తున్నాను' అని పేర్కొన్నారు.

# ఎల్లమ్మలో నాయికగా సాయిపల్లవి



సినిమాల ఎంపికలో సాయిపల్లవి చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది. కథలో కొత్తదనంతో పాటు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉంటేనే అంగీకరిస్తుంది. అందుకే ఆమె ఒప్పుకునే సినిమాల గురించి ప్రేక్షకులు ఆసక్తిని కనబరుస్తారు. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్నారు దర్శకుడు వేణు యెల్దండి. ఆయన తన తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ'ను తెరకెక్కించబోతున్నారు. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి దిల్‌రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్య కథాంశమిది. ఇందులో కథానాయిక పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఈ కథ సాయిపల్లవికి బాగా నచ్చడంతో వెంటనే అంగీకరించిందట. అయితే ఈ వార్తలో వాస్తవమేమిటో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదలకానుంది. అనంతరం 'ఎల్లమ్మ' సినిమా పట్టాలెక్కుతుందని సమాచారం.

# క్రైమ్ థ్రిల్లర్‌గా వస్తున్న నాని



నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. సక్సెస్‌ఫుల్ 'హిట్' సినిమా ఫ్రాంఛైజీలో వస్తున్న మూడో చిత్రమిది. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. శ్రీనిధిశెట్టి కథానాయిక. ప్రస్తుతం కశ్మీర్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నాని.. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా కనిపించనున్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాని ట్రెండీ స్టైలిష్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. కశ్మీర్ షెడ్యూల్‌లో యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నామని, ఇవి సినిమాలో హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. వచ్చే ఏడాది మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జే మేయర్, రచన-దర్శకత్వం: శైలేష్ కొలను.

# దూరదర్శిని.. 90ల నాటి ప్రేమను గుర్తుచేస్తూ..



ప్రేమకు కాలంతో సంబంధం లేకున్నా, కొన్ని ప్రేమ కథలు మాత్రం చరిత్రలో చెరిగిపోని గుర్తులుగా నిలుస్తాయి. అలాంటి కథతోనే ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది దూరదర్శిని సినిమా. "దూరదర్శిని - కలిపింది ఇద్దరిని" అనే ట్యాగ్ తో రూపొందుతున్న ఈ చిత్రం 90ల నాటి నేపథ్యంలో ఒక భిన్నమైన ప్రేమ కథను ప్రేక్షకులకు అందించబోతోంది. ఈ చిత్రంలో హీరోగా సువిక్షిత్ బొజ్జా, హీరోయిన్‌గా గీతికా రతన్ నటిస్తుండగా కార్తికేయ కొమ్మి దర్శకత్వం వహిస్తున్నారు. వరాహ మూవీ మేకర్స్ బ్యానర్‌పై బి. సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇక ఈ చిత్రం ఒక హృదయాన్ని హత్తుకునే ప్రేమ కథగా రూపుదిద్దుకుంటోంది. "దూరదర్శిని" పేరుతోనే 90ల కాలం గమనాన్ని అద్దం పట్టే ప్రయత్నం జరుగుతోంది. రిలీజ్ చేసిన టీజర్ లో బ్యాక్ గ్రౌండ్ ఆర్ట్ వర్క్ మంచి ఫీల్ ను కలిగిస్తోంది. హరి - వాణి అనే సున్నితమైన క్యారెక్టర్స్ మధ్యలో సినిమా కథ ఉంటుందని క్లారిటీ ఇచ్చేశారు. ఇక ఆ తరువాత వచ్చే ఇబ్బందులు, ప్రేమలో ఉండే ఎమోషన్స్ ను హార్ట్ కు టచ్ అయ్యేలా చూపించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ చిత్రానికి హీరో సువిక్షిత్ చాలా కష్టపడి పని చేశాడు. జెమిని సురేశ్ ఈ చిత్రంపై ఎంతో అభిమానం వ్యక్తం చేస్తూ, మంచి విజయాన్ని సాధిస్తుందని నమ్మకంగా చెబుతూ వచ్చాడు. 90ల ప్రేమను గుర్తుచేసే ఈ చిత్రం ప్రతీ ఒక్కరికి అనుభూతి పంచుతుంది" అని అన్నారు. ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించిన జెమిని సురేష్ మాట్లాడుతూ, "ఈ సినిమా నా కెరీర్‌లో ప్రత్యేకమైనది. 90ల కాలాన్ని అద్దం పట్టేలా దర్శకుడు అద్భుతంగా చిత్రీకరించాడు. ప్రేక్షకులను వారి స్వంత ప్రేమ కబుర్లకు తీసుకెళ్లే విధంగా ఈ కథ రూపుదిద్దుకుంది" అని వెల్లడించారు. సినిమాలో వాణి పాత్రలో నటిస్తున్న గీతికా రతన్ మాట్లాడుతూ, "ఈ చిత్రం 90ల నాటి స్వచ్ఛమైన ప్రేమను ఆవిష్కరించేలా రూపొందించబడింది. హరి, వాణి మధ్య ప్రేమకథ ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టులో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని తెలిపారు. హరి పాత్ర పోషిస్తున్న సువిక్షిత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "90ల కాలాన్ని అద్దం పట్టేలా ఈ కథ నడుస్తుంది. ఇది ప్రతి ఒక్కరు వారు జీవించిన అనుభవాలను గుర్తు చేసుకునేలా ఉంటుంది. పాత్రలు, లొకేషన్లు అన్ని సహజంగా ఉండేలా డిజైన్ చేశాం. ఈ చిత్రంలోని భావోద్వేగాలు ప్రతీ ఒక్కరినీ కదిలిస్తాయి" అని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సినిమాలో ముఖ్య పాత్రలు పోషించిన ఇతర నటీనటులు, టెక్నీషియన్లు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. సంగీత దర్శకుడు ఆనంద్ గుర్రన్ అందించిన బాణీలు ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తాయని చిత్రబృందం తెలిపింది. ప్రేక్షకులను 90ల కాలం మనస్సులోకి తీసుకెళ్లే ఈ చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. 'దూరదర్శిని' అందించే అనుభవం ఎలాంటి గుర్తులను మిగిలిస్తుందో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాలి.